## 26,129 మంది పరీక్షకు హాజరు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా వ్యాప్తంగా 126 పరీక్షా కేంద్రాల్లో 26,129 విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని కలెక్టర్ డాక్టర్ మాధవీలత పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఎస్‌కెవిటి పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి సైన్స్ పరీక్ష విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పదోతరగతి పరీక్షా కేంద్రాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. వేసవి దృష్ట్యా తాగునీరు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతిని నిషేధించామన్నారు. కలెక్టర్ వెంట ఎంఇఒ ఎస్.అబ్రహం తదితరులున్నారు.

# జిల్లాలో ముమ్మరంగా వరి కోతలు

### హార్వెస్టింగ్ యంత్రాలకు పెరిగిన డిమాండ్

### ఎకరాకు రూ.2,600 నుంచి రూ.3వేల వసూలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ముమ్మరంగా వరి కోతలు ప్రారంభం అయ్యాయి. నెలాఖరు నాటికి 90 శాతం కోతలు పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వరి కోతల కోసం అధిక శాతం మంది రైతులు హార్వెస్టర్లను వినియోగిస్తున్నారు. కోత మిషన్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరగటం, మరో వైపు డీజిల్ ధరలు కూడా అదే స్థాయిలో అధిక మవ్వటంతో వీటి అద్దెలను పెంచేశారు. ఎకరాకు రూ.400 చొప్పున అదనపు వసూలు జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా సాగు జరిగిన 1.50 లక్షల ఎకరాలపై అదనపు భారం సుమారు రూ.6 కోట్ల భారం పడనుందని అంచనా. ఏడాది కిందట లీటరు డీజిల్ ధర రూ.94ఉండగా...ప్రస్తుతం రూ.99కి చేరింది. 12 నెలల వ్యవధిలో రూ.5 పెరగడంతో యంత్రాలు, వ్యాపారాల ధరలు కూడా పెరిగాయి. ఇందులో భాగంగానే వరి పంట కోసే హార్వెస్టర్ మిషన్ల నిర్వాహకులు ఛార్జీలు పెంచారు. గత సీజన్‌లో ఎకరా వరి కోతకు రూ.2,200వసూలు చేయగా.. ఈసారి రూ.2,600కు పెంచారు. కొన్ని మండలాల్లో రూ.3వేల వరకూ వసూలు చేస్తున్నారు. అత్యధిక శాతం హార్వెస్టర్ల యజమానులు సిండికేట్‌గా మారడంతో ఇష్టారీతిన వసూలు జరుగుతున్నాయి.

**రైతులపై రూ.6 కోట్లకు పైగా భారం**

జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. వరి కోతలకు వినియోగించే హార్వెస్టర్ల ఛార్జీల పెంపుతో జిల్లా రైతులపై రూ.6 కోట్ల అదనపు భారం పడుతోంది. గతంలో కూలీల్తో వరి కోతలు చేసేవారు. కాలక్రమేణా ఖర్చుతోపాటు సమయం కలిసి రావడంతో అందరూ హార్వెస్టర్ యంత్రాలపై ఆధారపడుతున్నారు. అందుకే ఏ గ్రామంలో చూసినా హార్వెస్టర్లు ఉంటున్నాయి. తమిళనాడు, తెలంగాణ ప్రాంతాలకు చెందిన హార్వెస్టర్లు కూడా సీజన్‌లో ఇక్కడికి వస్తున్నాయి. ఎకరా పంట కోయాలంటే హార్వెస్టర్‌కు 6 లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది. లీటరు డీజిల్‌కు రూ.5 ధర పెరిగినందున అదనంగా రూ.30 వసూలు చేయాలి. కానీ హార్వెస్టర్ల యజమానులు రూ.400 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.

**ఆందోళనలో రైతులు**

రెండేళ్లుగా ఎరువులు, పురుగుల మందులు పెరడంతో పాటు డీజిల్ ఖర్చులు క్రమ క్రమంగా పెరగడంతో వరి సాగుకు పెట్టుబడి ఖర్చులు మునుపెన్నడూ పెరిగాయి. నారు పోయడం, నాట్లు వేయడం, మూడుసార్లు ఎరువులు, రెండుసార్లు కలుపు, జింకు, గడ్డిమందు, కూలీల ఖర్చులు కలిపి ఎకరాకు సాగుకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకూ ఖర్చు అవుతోంది. కౌలు రైతులకు అదనంగా మరో రూ.3000 వరకూ ఖర్చు పెరుగుతోంది. ఎకరాకు సగటున 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో కింటాలు రూ.1,960 చొప్పున, ప్రైవేటు మిల్లుల్లో రూ.1,600 చొప్పున చెల్లిస్తున్నారు. ఈ లెక్కన ఎకరాకు రూ.32,000 మించి ఆదాయం వచ్చే అవకాశం లేదు. ఆరు నెలలు కష్టపడినా స్వంత భూమి రైతులకు రూ.2 వేలకు మించి ఆదాయం లభించే అవకాశం లేదు. కౌలు రైతులకు కూలి కష్టం కూడా దొరకని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో సాగుకు స్వస్తి చెప్పే పరిస్థితులు కన్పిస్తున్నాయి.

**నెలాఖరు నాటికి 90 శాతం వరి కోతలు పూర్తి**

జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. ప్రస్తుతం 4663 ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. అత్యధికంగా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లో కోతలు 17 శాతం, కొవ్వూరు డివిజన్‌లో 3 శాతం పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా సరాసరిన 8 శాతం పూర్తయింది. నెలాఖరు నాటికి దాదాపుగా 90 శాతం పూర్తవుతాయని అంచనా వేస్తున్నాము.

- ఎస్ మాధవరావు , వ్యవశాయ శాఖ జిల్లా అధికారి, తూర్పుగోదావరి జిల్లా

**డీజిల్ ధర పెంపుతో అధిక చెల్లింపులు**

డీజిల్ ధరలు పెరగడంతో ఎకరాకు రూ.2600 తప్పనిసరిగా చెల్లించాలని హార్వెస్టర్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో హార్వెస్టర్ల యజమానులు అడిగినంత చెల్లించి వరి కోతలు చేయిస్తున్నాము. ప్రభుత్వం, అధికార యంత్రాంగం దృష్టి సారించాలి. పెరుగుతున్న ధరలకు అడ్డుకట్ట వేయకపోతే సాగు చేయడం రాబోయే రోజుల్లో కష్టతరంగా మారనుంది.

- ఆర్. గోవర్ధనరావు, వరి రైతు రాజమహేంద్రవరం గ్రామీణం

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత, అధికారులు

# పారదర్శకంగా ఓటర్ల జాబితా

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో గురువారం ఓటర్ల క్లెయిమ్స్ పరిష్కారం, వెరిఫికేషన్, ఫామ్ 6బి, డూప్లికేట్ ఓటర్ తొలగింపు, ర్యాండమ్ తనిఖీలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొమ్మిది అంశాల అజెండాలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధత, ఓటర్ల జాబితా -బీఓ ఎల్ ఓ రిజిస్టర్, రాబోయే 2024 సాధారణ ఎన్నికలకు ముందస్తు కార్యాచరణ, రాజకీయ పార్టీలు సమన్వయ సమావేశం, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గం స్థాయిలో పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల జాబితా విషయంలో హేతుబద్ధీకరణ విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటర్ నమోదు, తొలగింపులో పారదర్శకత జవాబుదారీతనం ఉండటం ముఖ్యం అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన విధంగా నమోదు, తొలగింపు ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా మరోసారి పరిశీలన చేయాలన్నారు. 2024 సాధారణ ఎన్నికల నిర్వహించే క్రమంలో జూన్ 30 నాటికి సమాన ప్రక్రియ పద్ధతి (ఎస్‌ఒపి)ని రూపొందించాల్సి ఉంటుందన్నారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడానికి పూర్తి చర్యలు తీసుకున్నామన్నారు. 2022 అక్టోబర్ నుండి జనవరి 5 వరకు జిల్లాలో 54,773 మంది ఓటరు నమోదు, మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేస్తున్నారని తెలిపారు. వీటిలో 4,386 తిరస్కు రించామని, 49,437 పరిష్కారం చేశామన్నారు. ఇంకా 948 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. జనవరి నుంచి మార్చి 2023 వరకు 27,170 దరఖాస్తులురాగా 17,517 ఆమోదించామని, 8,723 పరిశీలనలో ఉన్నాయన్నారు. ఓటర్లకు సంబంధించి లాజికల్ ఎర్రర్ గుర్తించామని, వాటిని సరి చేస్తున్నామన్నారు. 2023 జనవరి 5నాటికి ప్రకటించిన ఓటర్ల జాబితా ప్రకారం పరిశీలన చేస్తున్నామన్నారు. జిల్లాకు చెందిన ఎపిక్ కార్డులకు సంబంధించి 29,492 డేటా ఎంట్రీ చేశామన్నారు. వీటిలో 17,440 ఎన్నికల కమిషన్ ద్వారా ప్రాసెస్ చేసి, 15,047 పంపిణీ చేశామన్నారు. జిల్లాకు చెందిన 240 ఎపిక్ కార్డులను చిరునామా, తదితర మార్పుల కారణంగా తిరిగి పంపించామన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, నియోజకవర్గ ఎన్నికల అధికారులు, అనపర్తికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గెయిల్ (ఐ) లిమిటెడ్) ఎబివిఎస్‌బి.శ్రీనివాస్, ఆర్‌డిఒలు ఎ.చైత్రవర్షిణి, ఎస్.మల్లిబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.గీతాంజలి, టిఇఎం.రాజు, ఎ.కుమార్, తహశీల్దార్ పవన్‌కుమార్, తదితరులు హాజరయ్యారు.

## 16న కందుకూరి నృత్య రూపకం

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సంఘసంస్కర్త, నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం 175వ జయంతి సందర్భంగా హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే కందుకూరి వీరేశలింగం జీవితంపై సంగీత నత్య రూపకం ప్రదర్శన నిర్వహిస్తున్నామని కందుకూరి 175వ జయంతి నిర్వహణ కమిటీ బాధ్యులు బి.పవన్ తెలిపారు. స్థానిక నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా కందుకూరి జయంతి కార్యక్రమం గోడపత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. వీరేశలింగం మహిళా అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. కందుకూరి నడిచిన రాజమహేంద్రవరం నగరంలో ఉండడం గర్వకారణమన్నారు. కందుకూరి జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న సంగీత నత్య రుపకం ప్రజలందరూ హాజరై వీక్షించాలని పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం పౌర సంఘాలు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ భాగస్వామ్యం అయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరి జయంతి నిర్వహణ కమిటీ, పౌర సంక్షేమ సంఘం నాయకులు బి.పవన్ మాట్లాడుతూ కందుకూరి తన యావదాస్తిని, జీవితకాలం మొత్తాన్ని విద్యావ్యాప్తి కోసం త్యాగం చేశారని గుర్తు చేశారు. కందుకూరి స్థాపించిన హితకారిణి సమాజం ద్వారా వేల మందికి 111 ఏళ్ల నుంచి విద్య అందుతుందన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆనం కళా కేంద్రంలో నృత్యరూపక ప్రదర్శన ఉంటుందన్నారు. ఎలాంటి ప్రవేశరుసుము లేదన్నారు. దీనికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అదనపు కమిషనర్, ప్రజా సంఘాల నాయకులు బి.రాజులోవ, పి.తులసి, ఎన్.రాజా బి.పూర్ణిమరాజు, ఐ.సుబ్రహ్మణ్యం, వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్ దినేష్‌కుమార్ తదితరులు

## ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తనిఖీలు

ప్రజాశక్తి - చాగల్లు, నల్లజర్ల

చాగల్లు మండలం మార్కొండ పాడు శివారు కుంకుడిమిల్లు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్.విజయప్రతాప్‌రెడ్డి తనిఖీ చేశారు. గడువుతీరిన కందిపప్పు ఉండడంతో అంగన్ వాడీలకు మెమో జారీ చేశారు. రేషన్ డీలర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నగట్ల శివారు ఎంఎల్‌ఎస్ పాయింటులో రికార్డులు పరిశీలించారు. సరైన తూకం వేసి ఇవ్వకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట ఎఎస్‌ఒ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు. నల్లజర్ల గ్రామంలోని ఆనంద నిలయంలో విజయ్‌ప్రతాప్‌రెడ్డి తనిఖీలు నిర్వహించారు. వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. మెనూ అమలుపై ఆరా తీశారు. వార్డెన్ ధర్మయ్య మాట్లాడుతూ వర్షాకాలం వస్తే వసతి భవనం తోపాటు వంట షెడ్డు టాయిలెట్స్ మొత్తం నీట మునిగిపోతున్నాయని తెలిపారు. ఆయన వెంట జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి, ప్రసాదరావు, ఎఎస్‌ఒ విజయ భాస్కరరావు, డిటి సుజాత, విఆర్‌ఒ ఆర్.లక్ష్మణమూర్తి ఉన్నారు.

## సమస్యలపై ఎంఎల్‌ఎ ఆరా

**దేవరపల్లి :** ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో ప్రజలతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో ఎక్కడా కూడా తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా చేరువయ్యేలా అధికారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పనిచేయాలన్నారు.

# జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### హోం మంత్రి ఇలాకాలో దళితుల హత్యలు

### విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీ హర్షకుమార్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సొంత చెల్లెలు షర్మిలకు, చిన్నాన్న కుమార్తె సునీతారెడ్డికి న్యాయం చేయలేని సిఎం జగన్ రాష్ట్రంలోని అక్కాచెల్లెమ్మలకు న్యాయం చేస్తున్నట్లు పదేపదే చెప్పడం హాస్యాస్పదంంగా ఉందని మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ విమర్శించారు. రాజీవ్ గాంధీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివేకా హత్య ఎవరు చేయించారో అందరికీ తెలుసన్నారు. మహిళలకు అన్యాయం జరిగితే పది నిమిషాల్లో అక్కడ ఉంటామని జగన్ చెబుతున్న మాటలు నీటిమూటలేనన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు 108 వాహనానికి ఫోన్ చేసినా రాలేదన్నారు. తన వాహనంలో క్షతగాత్రుడ్ని ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ కోసం జగన్ గొప్పగా చెప్పుకుంటున్నారని కాని పిహెచ్‌సిలో వైద్యులు అందుబాటులో ఉండట్లేదన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం గురించి తెలంగాణ మంత్రి కెటిఆర్ మాట్లాడిన తర్వాత జగన్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. జగన్ పాలనలో దళితులపై దాడులు, హత్యలు పెరిగాయని విమర్శించారు. సీతానగరం పోలీసు స్టేషన్లో శిరోముండనం జరిగిన బాధితుడికి ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. హోం మంత్రి తానేటి వనిత నియోజకవర్గంలో ఇరువురు దళితులను హత్య చేసినా బాధిత కుటుంబాలకు న్యాయం జరగలేదని తెలిపారు. పైగా హోం మంత్రే నిందితులకు మద్దతుగా మాట్లాడుతూ 'వారు రూ.10 లక్షలు ఇస్తారు తీసుకోండి' అని మృతుని కుటుంబానికి చెప్పడం దారుణమన్నారు. ప్రభుత్వం న్యాయం చేయడంలేదని హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఆలస్యం అవుతోందని హర్షకుమార్ వ్యాఖ్యానించారు. మార్గదర్శి చిట్ ఫండ్స్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకపోయినా జగన్ ప్రభుత్వం రామోజీరావు పట్ల కర్కశంగా వ్యవహరించడం తగదన్నారు మార్గదర్శి వల్ల నష్టం జరిగిందని, మోసం చేశారని ఎవరు చెప్పకపోయినా ఎందుకు అంత కక్ష అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో శిరోముండనం బాధితుడు ప్రసాద్, మృతుడు గెడ్డం శ్రీను తండ్రి బుల్లయ్య పాల్గొన్నారు.

## ప్రచార భేరీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, కొవ్వూరు రూరల్

మోడీని గద్దె దించండి దేశాన్ని కాపాడండి నినాదంతో ఈనెల 14 నుండి 30 వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యాన్న చేపట్టనున్న ప్రచారభేరి పోస్టర్‌ను అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల, ప్రైవేటీకరణ విధానాలు తిప్పి కొట్టాలన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడాలన్నారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ కార్యక్రమాలు జరుగతున్నాయన్నారు. వీటిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తూరుగోపు వెంకటేశ్వరరావు, స్థానిక యువకులు చిన్నం ప్రకాష్, ఇంజే మోహన్, వీరవల్లి వెంకట సుబ్బారావు, కొండేటి నాగేశ్వరరావు, గంజి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. కొవ్వూరులోని సిపిఎం కార్యలయంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్‌బాబు 'ప్రచార భేరి' పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బిజెపి పాలనలో ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా నిరంకుశ పాలన సాగుతుందన్నారు. అదానీ వ్యవహారంపై ప్రపంచ వ్యాప్తంగా పలు విమర్శలు వస్తున్నా కేంద్రం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దగ్గు రాధాకృష్ణ, కెకె.దుర్గారావు, వి.నరసింహమూర్తి, బి.రవి, కె.రత్నాజీ, ఎన్.శ్రీను, బి.భద్రం, జి.కృష్ణ పాల్గొన్నారు.

కొవ్వూరులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

## 'జగన్‌వైపే రాష్ట్ర ప్రజలు'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు నమ్మకంగా ఉన్నారని, వారంతా జగన్ వైపే నిలబడుతున్నారని గృహ సారథుల మండల కన్వీనర్ కటారి సిద్ధార్థ రాజు అన్నారు. గురువారం పసలపూడి, ఉండ్రాజవరం గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న మా నమ్మకం స్టిక్కర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నరహరశెట్టి సరోజిని, సర్పంచ్ మిండే వెంకటరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షాజహాన్, వైసిపి నాయకులు ది.సుధాకర్, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## సీప్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం బౌద్ధ దమ్మ పీఠంలో సీప్‌కు పరీక్షకు వెళ్లేవారికి ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ అందిస్తామన్లి పీఠాధిపతి భంతే అనాలయో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి మే 9 తేదీ వరకు ఈ శిక్షణ అందిస్తామన్నారు. ఈ శిక్షణలో రోజువారి పరీక్షలు మొత్తం 12, గ్రాండ్ టెస్టులు 10 ఉంటాయన్నారు. మల్లిన సత్యనారాయణ, బూరుగుపల్లి కళా రావు , గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఈ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. గోకుల్ కృష్ణ, టి.కృష్ణ పర్యవేక్షణలో నిర్వహించే శిక్షణను పరిసరప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేరు రిజిస్ట్రేషన్ కోసం 9866848509 నెంబరును సంప్రదించాలన్నారు.

## చాగల్లులో కుక్కల స్వైర విహారం

**చాగల్లు :** చాగల్లు గ్రామంలోని కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ద్విచక్ర వాహనదారుల వెంబడిపడి వారిని బెంబేలెత్తిస్తున్నాయి. తాజాగా చాగల్లు గ్రామానికి చెందిన జొన్నకూటి సత్యనారాయణ వెంకటకష్ణ థియేటర్ వెనుక భాగాన తన సొంత భూమిలో నాటు కోళ్లను, గేదెలను పెంచుకుంటున్నారు. బుధవారం రాత్రి కంచెను దాటి కొన్ని వీధి కుక్కలు సుమారు 30 కోళ్లను, కోడూరు రాముకు చెందిన రెండు గేదె దూడలపై దాడి చేశాయి. గ్రామస్తులపైనా కుక్కలు దాడులు చేస్తున్నాయి. పక్క గ్రామాల్లో పట్టుకున్న వీధి కుక్కలను చాగల్లు గ్రామంలో వదిలి వేయడంతో వీటి సంఖ్య పెరిగిపోయిందని స్థానికులు చెబుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కల నుంచి కాపాడాలని వారు కోరుతున్నారు.

## అజ్జరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

**పెరవలి :** మండలంలోని అజ్జరంలో గురువారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కొందరికి ఒక చేతితో ఇస్తూ మరొక చేతితో తీసుకుంటుందన్నారు. పన్నుల భారం మోపుతూ పేదలను మరింత ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అధికాల రామకృష్ణమ్మ, రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి బొడ్డు రామాంజనేయులు, నాయకులు పోతాబత్తుల శ్రీను, పి.శ్రీను, పి.సురేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువకుని మృతదేహం లభ్యం

**ఉండ్రాజవరం :** మండలంలోని చివటంలో బుధవారం గోస్తనీ నదిలో గల్లంతైన మందపాటి జాన్‌ఆశిష్ మృతదేహం గురువారం లభ్యమైందని పోలీసులు తెలిపారు. గురువారం గజ ఈతగాళ్ల సాయంతో కాలువలో గాలించగా మతదేహం లభ్యమైనట్లు తెలిపారు. నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన మందపాటి జాన్ ఆశిష్ బుధవారం స్నానానికి కాలువలోకి దిగి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం

**కొవ్వూరు రూరల్ :** రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందుతుందని తద్వారా 90 శాతం మందికి రక్షణ లభిస్తోందని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. కొవ్వూరు టౌన్ 12 వార్డులో గురువారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి వనిత మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలనే సదుద్దేశంతో జగన్ పాలన సాగుతుందన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## మూడు రోజులపాటు విద్యుత్ కోతలు

**తాళ్లపూడి :** ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మోదుగులమ్మ జాతర సందర్భంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా మరమ్మతు పనులు, అత్యవసర పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉంటాయని ప్రక్కిలంక విద్యుత్ సబ్ స్టేషన్ ఎఇ సిహెచ్.వెంకట్రావు తెలిపారు. గురు, శుక్ర, శనివారాలలో తాళ్లపూడి, ప్రక్కిలంక, వేగేశ్వరపురం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరిగి మూడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. గ్రామ ప్రజలు గమనించి సహకరించాలని కోరారు..

## ఉత్సాహంగా ' జగనన్నే మా భవిష్యత్తు'

**తాళ్లపూడి :** మండలంలోని తిరుగుడుమెట్ట, వేగేశ్వరపురం, పెద్దేవం గ్రామాల్లో గురువారం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుగుడు మెట్ట గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొవ్వూరు ఎఎంసి చైర్మన్ వల్లభశెట్టి శ్రీను, సర్పంచ్ వల్లభశెట్టి గంగాభవాని, వైసిపి నాయకులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, వైసిపి నాయకులు శీర్ల బ్రహ్మానందం, గృహవారథులు పాల్గొన్నారు. పెద్దేవంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉపసర్పంచ్ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో రెండోరోజు జగనన్న నువ్వే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బడులు తెరిచే నాటికి జెవికె కిట్ల పంపిణీ

**కడియం :** బడులు తెరిచేనాటికి జెవికె కిట్లను విద్యార్థులకు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని రాష్ట్ర పరిశీలకులు, కెజిబివి డైరెక్టర్ డి.మధుసూధనరావు మండల కమిటీలకు సూచించారు. గురువారం కడియం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన జివికె కిట్ల స్టాక్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. మండల విద్యాశాఖాధికారి చైర్మన్‌గా ఏర్పాటు చేసిన కమిటీలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ మే నెలలో అన్ని పాఠశాలలకు కిట్లు పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం 10వ తరగతి పరీక్షల తీరును పరిశీలించారు.ఆయన వెంట ఎంఇఒ వి.లజపతిరాయ్, ఎఎంఒ గౌరీశంకర్, సిఎంఒ నారాయణరెడ్డి, సిఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిపిఒ ఆకస్మిక తనిఖీలు

**చాగల్లు :** మండలంలో చిక్కాల పంచాయతీ, సచివాలయాల్లో డిపిఒ టి.జగదాంబ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తొలుత చిక్కాల పంచాయతీలో ఎస్‌డబ్ల్యుపిసిని సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాసిమ్‌కు పలు సూచనలు జారీ చేశారు. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలన్నారు. పూర్తిస్థాయిలో శానిటేషన్ పనులను నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సర్పంచ్ కొయ్య మణి, మండల విస్తరణ అధికారి కె.రాజేష్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## వెంకన్న హుండీ ఆదాయం లెక్కింపు

**పెరవలి :** మండలంలోని అన్నవరప్పాడు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ ఆదాయాన్ని గురువారం ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో లెక్కించారు. రూ.1,97,431 అదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, చైర్మన్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్టూ'నిజం'




# సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల అభివృద్ధి

### నన్నయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ సురేష్‌వర్మ

ప్రజాశక్తి - రాజానగరం

సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నన్నయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ పి.సరేష్‌వర్మ అన్నారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో 'ఉన్నత్ భారత్ అభియాన్'పై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా సురేష్‌వర్మ, నోడల్ ఆఫీసర్ జి.నాగరాజు, రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.పావని హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి రిజిస్ట్రార్ సురేష్‌వర్మ మాట్లాడారు. సాంకేతిక రంగంలో సుధీర్ఘ కాలం పాటు పనిచేస్తున్న ఢిల్లీకి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫ్యాకల్టీ సభ్యుల బృందంతో ఉన్నత్ భారత్ అభియాన్ ప్రారంభమైందన్నారు. ఈ పథకంలో భాగంగా విద్యాసంస్థల పరిధిలో ఐదు గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సూచించి, తగిన సహకారం అందిస్తుందన్నారు. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ ఉన్నత్ భారత్ అభియాన్ లక్ష్యాలను తెలిపేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్, రూరల్ డెవలప్‌మెంట్, సేంద్రీయ వ్యవసాయాలపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. నోడల్ ఆఫీసర్ జి.నాగరాజు, రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.పావని మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఉన్నత్ అభియాన్ ద్వార సాధ్యమవుతుందన్నారు. పల్లెలను సుస్థిరమైన అభివృద్ధి దిశగా నడిపించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్స్ ఆర్.నాగేంద్రబాబు, కొల్లి సనత్‌కుమార్ సేంద్రియ వ్యవసాయం, గ్రామాల అభివద్ధి, ఉన్నత్ భారత్ అభియాన్ ద్వారా సహకారం వంటి విషయాలను వివరించారు. అనంతరం అతిథులను సన్మానించి, హాజరైన వారికి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.సుబ్బారావు, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఆర్.సాంబశివరావు, డాక్టర్ ఎన్.సుజాత, డాక్టర్ ఎం.గోపాలకష్ణ, డాక్టర్ జి.ఎలీషాబాబు, డాక్టర్ జె.రాజమణి, డాక్టర్ దొర తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు ఘోరాలు

## ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

సింగవరం ఇసుక ర్యాంపు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు బుధవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. అర్ధరాత్రి ఒంటి గంటకు సింగవరం ఇసుక ర్యాంపు నుండి వంగలపూడి గ్రామంలోనికి వెళుతున్న ఇసుక ట్రాక్టర్‌ను ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా మట్టి, ఇసుకను తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## సొసైటీ ఉద్యోగులకు రెండేళ్ల జైలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఊడిమూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతుల పేరున రుణాలు తీసుకుని మోసానికి పాల్పడిన అప్పటి సొసైటీ ఉద్యోగి వెన్నేటి సత్యనారాయణ, గంగవరం సొసైటీ బ్యాంక్ మేనేజర్ జివిఎస్.వర్మలకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. వీరిపై 2016లో పామర్రు ఎస్ఐ జి.నరేష్ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.శ్రీవాణి ముద్దాయిలకు రెండేళ్ల జైలు, రూ.20వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు నిచ్చారు. ఎస్ఐ కె.చిరంజీవి సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి రఘువీర్ కేసును వాదించారు.

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి-గోపాలపురం

సత్య స్వరూప్ కుమార్

ఇంటర్ విద్యార్థి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని చిట్యాలకు చెందిన గాలింకి సత్య స్వరూప్‌కుమార్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువు తున్నాడు. మొబైల్ ఎక్కువగా చూడటంతో స్వరూప్‌ను తండ్రి విల్సన్ మందలిం చాడు. దీంతో ఈనెల 12వ తేదీ రాత్రి 9 గంటల సమ యంలో స్వరూప్ బయటకు వెళ్లాడు. అప్పగి నుంచి ఇంటికి తిరిగి రాలేదు. చుట్టు పక్కల గాలించిన ఆచూకీ తెలియకపోవడంతో విల్సన్ గోపాలపురం పోలీస్ స్టేష న్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. 9440796665, 08813257433 నెంబర్లకు ఆచూకీ తెలిసినవారు సమాచారం ఇవ్వాలన్నారు.

## పి. వేమవరం ఘటనపై కేసుల నమోదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని పి.వేమవరం గ్రామంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి విచారణ సందర్భంగా ఏర్పడిన వివాదంపై గ్రామ సర్పంచ్ ఎలిశెట్టి నూక రత్నం, ఫిర్యాదుదారుడు మేడిద విగ్నేశ్వర నాగబాబులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు గురువారం రాత్రి సామర్లకోట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు.

ఇఫ్తార్‌లో పాల్గొన్న కొండబాబు

## దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక, చింతనల కలయికే రంజాన్ మాసమని, ముస్లింలు హిందువులు సోదర భావంతో కలిసి చేసుకునే పండుగ రంజాన్ అని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. మెయిన్ రోడ్డు జామియా మసీద్ (పెద్ద మసీద్)లో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో కొండబాబు పాల్గొన్నారు. మసీద్ కమిటీ సభ్యులు సాలువా పుష్పగుచ్చం అందించి వనమాడికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జామియా మసీద్ కమిటీ షేక్ ఇజాజుద్దీన్, కాజీ ఇమామ్ రాజాక్, ఫిష్ బాబు, బాబులు, నగర మైనారిటీ అధ్యక్షులు ఎస్‌కె రహీమ్, తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఎం.డి అన్సర్, ఎం.ఎ ఖాన్, తాజుద్దీన్, షేక్ ముర్తజ, ఎన్. సత్తిబాబు, యాదవ్ శ్రీను, తాడి శ్రీను పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ధర్మశాస్త్ర, శ్రీనివాసరావు

## ఎస్‌పిఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎస్‌పిఎఫ్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పోర్ట్ అధికారి ధర్మశాస్త్ర అన్నారు. కాకినాడ ఎంకరేజ్ పోర్ట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళ విభాగం (ఎస్పీఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పోర్ట్ అధికారి ధర్మశాస్త్ర, ఎస్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బి.శ్రీనివాసరావులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్ట్ అధికారి ధర్మశాస్త్ర మాట్లాడుతూ వివిధ సంస్థలు, ట్రేడ్ యూనియన్ల సహకారంతో ఎస్‌పిఎఫ్ సిబ్బంది చలివేంద్రాన్ని వేసవిలో మూడు నెలల పాటు కొనసాగిస్తారని తెలిపారు. ఎస్‌పిఎఫ్ సిఐ జి.శ్రీధర్, ఎస్ఐ కె.కృష్ణారావు, ఏఎస్ఐ పుల్లయ్య, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## టిడిపికి మద్దతు ఇవ్వండి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రానున్న ఎన్నికల్లో వైసీపీ కి ఓటేసి గెలిపిస్తే రాష్ట్ర ప్రజలందరూ అధోగతి పాలవుతారని, దానిని గ్రహించి తెలుగుదేశం పార్టీకి మద్దతునివ్వాలని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో "ఇదేం కర్మ రాష్ట్రానికి" కార్యక్రమాన్ని గురువారం సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఎల్ఎ చినరాజప్ప ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలు పంచి ప్రజలకు అవగాహన కల్పించారు. తోటకూర శ్రీనివాసు, సామర్లకోట పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# యానాం వార్తలు

రక్తదానం చేస్తున్న ఎంఎల్ఎ అశోక్

## మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - యానాం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నాయకులు కనకాల రాజు, సబ్బతి లోకేశ్వరావు, వడ్డి ఏడుకొండలు ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌టిపిపి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన రక్తదానం చేశారు. ఆర్ఎఒ మునిస్వామి, ఎస్‌పి రఘునాయిగన్, ఎస్ఐ శేరు నూకరాజులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహ కులు అతిధులను ఘనంగా సత్కరించారు. కాకినాడకు చెందిన శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ సెంటర్ పర్యవేక్షణలో రక్తాన్ని సేకరించారు. సుమారు 103 మంది రక్తదానం చేశారని నిర్వా హకులు తెలిపారు. అనం తరం రక్తదానం చేసిన వారికి త ఎంఎల్ఎ అశోక్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పండు సిద్ధార్థ కుమార్, చెక్కపల్లి లక్ష్మీబాయి, సబ్బతి శీను, యాళ్ళ వెంకట్ కుమార్, దుగ్గుదుర్తి మనోజ్, శ్యామరాజ్, ప్రిన్స్ పాల్గొన్నారు.

ఆయుష్ ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ అశోక్

## అభివృద్ధి పనుల పరిశీలన

యానాం నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆర్ఎఒ మునిస్వామితో కలిసి పరిశీలించారు. స్థానిక గోపాల్ నగర్లో నిర్మిస్తున్న ఆయుష్ ఆసుపత్రి, త్వరలో నిర్మించబోయే ఎంఎల్ఎ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం త్వరగతితన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఎంఎల్ఎ కార్యా లయ నిర్మాణానికి సంబంధించి భూ సర్వే నిర్వహించిన తర్వాత ప్రజా పనుల శాఖకు బదలాయించి త్వరలో నిర్మాణ పనులు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని ఎంఎల్ఎ అధికారులకు సూచించారు.

## వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

పుదుచ్చేరి సాంఘిక సంక్షేమశాఖ ద్వారా సుమారు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణానికి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ గురువారం ఆర్ఎఒ మునుస్వామితో భూమిపూజ చేశారు. స్థానిక మినీ సివిల్ స్టేషన్ పక్కన ఈ భవనాన్ని నిర్మించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఎంఎల్ఎ గొల్లపల్లికి ప్రజాపనుల శాఖ అధికారులు వివరించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ దవులూరి సత్యనారాయణ (సత్తిబాబు), ప్రజాపనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

### 15న తాగునీటి సరఫరాకు అంతరాయం

యానాం ప్రజా పనుల శాఖ ద్వారా టౌన్ వాటర్ వర్క్స్ వద్ద నిర్వహణ పనులు జరుగుతున్న కార ణంగా ఈనెల 15న మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్‌నగర్, కురసంపేట గ్రామాల్లో సాయంత్రం మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అందుకు ప్రజలు సహకరించి ముందుగానే నీటిని నిలువ చేసుకోవాలని ప్రజా పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు లంక కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్ఆర్‌కె కళాశాలలో అంబేద్కర్‌కు నివాళులు

## ఘనంగా అంబేద్కర్ జయంతి

యానాం నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ముందుగానే ప్రారంభమయ్యాయి. ఈ మేరకు స్థానిక ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్రను నామాడి అప్పారావు, లంక కృష్ణారావు లు వివరించారు. స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఇన్చార్జి ప్రిన్సిపాల్ చింతపల్లి కృష్ణ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కార్యక్రమానికి జనమిత్ర వార పత్రిక అధి నేత పొనుగుమట్ల విష్ణుమూర్తి పాల్గొని అంబేద్కర్ సాధించిన విజయాలపై వివరించారు. కార్యక్ర మంలో నెహ్రూ యువ కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

### బైక్ ర్యాలీ విజయవంతానికి పిలుపు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ పాత బస్టాండ్ నుండి శు క్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు జై భీమ్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎస్‌సి, ఎస్‌టి చైతన్య ర్యాలీ నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

### ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఫరంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మదర్ థెరిస్సా పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. పోస్టర్స్, ఫ్లకార్డ్లు ఉపయోగించి కౌమార దశలో వచ్చే సమస్యల పరిష్కారం గూర్చి వివరించారు.

గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న నానాజీ

## ప్రభుత్వ ఆస్తులు అమ్మేస్తుంటే .. నమ్మకం ఎలా వస్తుంది?

ప్రజాశక్తి -కరప

ప్రభుత్వ ఆస్తులు అమ్మేస్తుంటే ప్రజల్లో నమ్మకం ఎలా వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశించి జనసేన పార్టీ కాకినాడ రూరల్ ఇన్చార్జ్ పంతం నానాజీ ప్రశ్నించారు. జనం కోసం పవన్ - పవన్ కోసం మనం కార్యక్రమం మండలంలో పెద్దాపురప్పాడులో గంగమ్మ సావరం, ఎస్‌సి పేట, రామాలయం వీధి, పెద్దలోవ ప్రాంతాల్లో స్థానిక జనసేన నాయకులు ప్రదీప్, ప్రసాద్, వినేష్, బాబు ఆధ్వర్యంలో గురువారం ఆయన పాద యాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు అనంతరం పంతం నానాజీ మాట్లాడుతూ ఈ గ్రామంలో తాగునీరు, డ్రెయినే జీలు, స్మశానంలో సదుపా యాలు లేవు, పారిశుధ్య సమ స్యలు, దోమల బెడదా ఉందని తెలిపారు. హైస్కూల్ దగ్గర స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో భోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్, బండారు మురళీ, యాళ్ల పండు, సైనవరపు భవాని శంకర్, సుందర సత్తిబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ సూర్యనారాయణరెడ్డి

## పథకాలకు పేదరికమే ప్రామాణికం

ప్రజాశక్తి - పెదపూడి

పేదరికమే ప్రామాణికంగా తీసుకుని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి. జగన్ మళ్లీ రెండో సారి రాష్ట్ర ముఖ్య మంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి అన్నారు. కరకుదురులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి వైసిపి ప్రభుత్వం 46 నెలలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలో ఏ కుటుంబానికి ఎంత లబ్ది చేకూరిందో ఎంఎల్శ్రీ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి. జడ్‌పి టిసి పేపకాలయ వెంకటలక్ష్మి, అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సర్పంచి వుండ్రు చంద్రకళ, వైస్ ఎంపిపి కరెడ్ల వెంకన్న బాబు, హితకారిణి సమాజం డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ, పార్టీ మండల అధికార ప్రతినిధి వాసంశెట్టి మాధవ, మాజీ సర్పంచి సానా రాంబాబు, పార్టీ గ్రామ కన్వీనర్ పెమ్మనబోయిన రాజు, సొసైటీ డైరెక్టర్ టి.వెంక ట్రావు, పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM**
**O.S.373/2022**

**Between**:
Sri Peddada Narayana Rao ...Plaintiff
**And:**
Sri B. Venkata Raju ...Defendant
**SUMMONS**
To,
**The Defendant:**
**Byrraju Venkata Raju,**
S/o. Suryanarayana,
Hindu, aged 45 years,
R/at D.No.1-20/A,
Sivalayam Street,
Athreyapuram Village,
Vasanthavada,
East Godavari District.
Please take notice that the plaintiff herein filed the above suit seeking specific performance of agreement to sell dated 12-04-2019 executed by you, in favour of the plaintiff with alternative relief, etc. The suit stands posted to **04-05-2023** for your appearance. Therefore, you are hereby called upon to appear before the Hon'ble Court on the above said date at **10:30 A.M.** either in person or through a Pleader, in default of your appearance, the suit will be decided ex-parte.
(By Order of Hon'ble Court)
**G.M. REDDY,**
Advocate
Visakhapatnam-13,
Cell: 9849113617.

## మండపేట మున్సిపల్ మాజీ చైర్మన్ వీరసుభద్ర కన్నుమూత

వీర సుభద్ర (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - మండపేట

మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుమర్తి వీరసుభద్ర(84) గురువారం కన్నుమూశారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్థానిక బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం మండపేట శాఖలో ఆమె సేవలందిస్తున్నారు. ఆమె భర్త ఇనుమర్తి వీర్రాజు గతంలోనే మతి చెందగా ఆమె కుమారుని వద్ద ఉంటున్నారు. 1994 నుంచి 1999 వరకు ఆమె చైర్మన్‌గా సేవలందించారు. 2014 మున్సి పల్ ఎన్నికల వరకు టిడిపిలోనే కొనసాగారు. ఆమె మృతికి ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు, బిజెపి నేత కోన సత్యనారాయణ తదితరులు సంతాపం తెలిపారు. ఆమె మృతికి సంతాప సూచకంగా స్టీలు వ్యాపారులు గురువారం మధ్యాహ్నం నుంచి దుకాణాలు మూసివేశారు.

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - కొత్తపేట

పూజారిపాలెంలో సిసి రోడ్డు పనులకు ఎంపిపి గంగాధర్‌రావు గురువారం భూమి పూజ చేశారు. మండల ప్రజా పరిషత్ నిధులు రూ.5.80లక్షలతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. ఎంపిపి మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గునిపే శ్యామల, నాయకులు నాగరాజు, పొనుగుపాటి సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ బుల్లియ్య మృతి

ప్రజాశక్తి - అమలాపురం

బుల్లియ్య (ఫైల్ ఫోటో)

అమలాపురం మున్సి పల్ మాజీ చైర్మన్ ఉండ్రు బుల్లియ్య (74) గురువారం మృతి చెందారు. ఆయన కొంత కాలంగా కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విష మించడంతో మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు బుల్లియ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. బుల్లియ్య మృతికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పచ్చిమాల వసంతకుమార్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుల్లియ్య మృతి దళిత పోరాటా లకు తీరని లోటు అన్నారు. అనారోగ్యం తోనే దళిత ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు.

తుక్కేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి బొమ్మి

## దళిత నాయకులు ఈతకోట ఇకలేరు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం సాకుర్రుకు చెందిన దళిత నాయకుడు ఈతకోట తుక్కేశ్వరరావు బుధవారం రాత్రి మృతి చెందారు. రెండేళ్లుగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. రాజకీ యాల్లో క్రియాశీలకంగా పనిచేసేవారు. కోనసీమకు అంబేద్కర్ జిల్లాగా పేరు పెట్టాలని అహర్నిశలు తపించేవారు. ఏ ఒక్క రాజకీయ నాయకుడు కోనసీమ వచ్చినా కలిసి ఈ మేరకు వినతిపత్రం అందిస్తూ ఉండేవారు. మాదిగల ఉనికిని చాటేందుకు ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. వివాద రహితునిగా పేరొందిన తుక్కేశ్వరరావుకు భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు. ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ గురువారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఆయన వెంట మోకాటి నాగేశ్వరరావు, పాలమూరి ధర్మ పాల్, దళిత నాయకులు ఉన్నారు.

## మండపేట సబ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్ఇ

ప్రజాశక్తి - మండపేట

మండపేట పట్టణంలోని మాండవ్యపురం సబ్ స్టేషన్‌ను విద్యుత్ శాఖ ఎస్ఇ టివివిఎస్ఎన్.మూర్తి గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం 18.05 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగం ఉండగా మే నెలనాటికి 21.05 మిలియన్ యూనిట్లకు పెరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 221 సబ్ స్టేషన్లు ఉండగా 20 సబ్ స్టేషన్లు తమ శాఖ ఆధ్వర్యంలో మిగిలినవి కాంట్రాక్టు ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. మీటర్ రీడింగ్‌కు సంబంధించి 83 సెక్షన్లు వుండగా 23 సెక్షన్లలో మొబైల్ బిల్లింగ్ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఉద్యోగుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉందన్నారు. ఆయన వెంట రామచంద్రపురం డిఇ దాట్ల శ్రీధర్‌వర్మ, ఎడి జి.తిరుమలరావు, కాంట్రాక్టర్ యడ్ల వెంకట్రావు ఉన్నారు.




**గ్రామపంచాయతీ కార్యాలయం, అజ్జరం**
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
**టెండరు ప్రకటన**
ఆర్.సి. నెం.04/23 తేది: 16-03-2023
తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, అజ్జరం గ్రామపంచాయతీకి తేదీ 01-04-2023 నుండి తేదీ 31-03-2024 వరకు ఒక సంవత్సరం కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుటకు సిబ్బంది కొరకు టెండర్లు కోరుతున్నారు. పూర్తి వివరములకు కార్యాలయం పనివేళలో అడిగి తెలుసుకొనగలరు.
1) పారిశుద్ధ్య పనులు నిర్వహణ (స్వీపర్లు) - 02
2) వీధిలైట్లు నిర్వహణ (ఎలక్ట్రీషన్) - 01
3) త్రాగునీరు సరఫరా ట్యాంక్ ఆపరేటర్ - 01
4) క్లాప్ మిత్ర (పారిశుధ్య పనులు) - 03
5) పారిశుధ్య వ్యాన్ డ్రైవర్ - 01
**శ్రీమతి గారపాటి వెంకట నాగ సుధా**
సర్పంచ్, అజ్జరం గ్రామపంచాయతి
సం/- **కె.మల్లిఖార్జునరావు**
పంచాయతి కార్యదర్శి, అజ్జరం గ్రామపంచాయతి

## 29న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో ఈ నెల 29 వ తేదీన జరిగే 6 వ తరగతి ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 36 కేంద్రాలలో ఈ పరీక్ష జరు గుతుందన్నారు. కాకినాడ జిల్లాలో 14, కోనసీమ జిల్లాలో 15, తూర్పు గోదావరి జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షకు 8779 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. 29వ తేదీ ఉదయం 11.30 నుంచి1.30 గంటల వరకు పరీక్ష జరుగుతుం దన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందవచ్చున్నారు. వివరాలకు 9100678034, 9440554832 నెంబర్లలో సంప్రదించవచ్చున్నారు.

## గడ్డి ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ములగపూడి గ్రామంలో గురువారం ట్రాక్టర్లో తరలిస్తున్న గడ్డి విద్యుత్ వైర్లకు తగులుకోవడంతో మంటలు చెలరేగడంతో స్థానికులు గడ్డి ట్రాక్టర్లను గ్రామ శివారుకు తీసుకువెళ్లి మంటలు అదుపు చేసినప్పటికీ ట్రాక్టర్ ఉన్న గడ్డి. పూర్తిగా దగ్ధం అయింది ట్రాక్టర్ పాక్షికంగా దగ్ధమైంది.

## సోహిద్దిన్ బాబా సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇటీవల మృతిచెందిన ఒకటవ సచివాలయం విద్యా కార్యదర్శి ఎస్.కె సోహిద్దిన్ బాబా మృతికి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సాను భూతిని తెలియజేశారు. గురువారం స్థానిక ఫకీరు నుయ్యి వీధిలోని ఎన్జీవో అసోసియేషన్ భవనంలో సోహిద్దిన్ బాబా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షులు డిడి సుబ్ర హ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

**దస్తావేజులు పోయినవి**
కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, మల్లేపల్లి గ్రామ కాపురస్తులు అయిన దొమ్మా చంద్రవతి, భర్త: వెంకటరాజు (లేటు) లకు చెందిన దస్తావేజు మల్లేపల్లి నుండి జగ్గంపేట వైపు వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. సర్వే నెం. 863/8 మరియు సర్వే నెం. 863/1లో గల య.1-47 సెంట్లకు రెండవ సర్వే నెం. 870/1 మరియు 870/1(బి) లో గల య.1-41 సెంట్లకు గల భూమికి సంబంధించి దస్తావేజులు పోయినవి. పైవి దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.
**దొమ్మా శ్రీను**
**మల్లేపల్లి గ్రామం, గండేపల్లి మండలం.**
**సెల్: 99497 58666**

**దస్తావేజు పోయినది**
తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, మొండెపులంక గ్రామ కాపురస్తులు మార్ని ధర్మ సత్య శ్రీనివాస్ గారికి చెందిన స్థలము అనగా తూర్పు గోదావరి జిల్లా, కడియం మండలం, కడియం గ్రామమునకు చెందిన ఆర్.ఎస్.నెం. 463/1 రులో చ॥గ॥ 72-19లు ఖాళీ స్థలమునకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం. 7541/2022రుకు ఒరిజినల్ దస్తావేజు యాగన రాజేశ్వరరావు గారి యొక్క డో.నెం. 4-15రుకు కార్యాలయమునకు సంబంధించిన గుమస్తా గారు అయిన కె.వెంకటేశ్వర్లు గారు కడియం గ్రామములో గల జిరాక్సు షాపునకు వెళ్ళు సమయంలో మార్గ మధ్యములో పడిపోయినది. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు (నెం. 7541/2022) ఎవరికైనా దొరికిన ఎడల దయచేసి ఈ క్రింద ఉదహరించిన ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.
**యాగన రాజేశ్వరరావు**
**సెల్: 94405 37047**

**ప్రకటన**
**మహారాజ శ్రీ నిడదవోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ ఫస్టు క్లాసు మెజిస్ట్రేట్ వారి కోర్టులో**
**IA 824/2022 in OS No.174/2022**
Between :
**గుమ్మడి భీమారావు - పిటీషనరు/వాది**
And
**తిరుమళ్ళ రంజిత్ కుమార్ - రెస్పాండెంట్/ప్రతివాది**
To,
**తిరుమళ్ళ రంజిత్ కుమార్ S/o గౌతు మునేశ్వర రావు,** D.No.2-34, పోస్టాఫీసు వీధి, అట్లపాడు, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు దావాలో మీకు నోటీసులు, సమన్లు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం **ది.20-04-2023 తేదికి వాయిదా అయి ఉన్నది.** కనుక ఆ రోజు **ఉదయం 10.30 లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీ తరుపున సమాధానం దాఖలు చేసుకోవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది. **వాయిదా తేది. 20-04-2023.**
**ఫణితిన వీరాంజనేయ చౌదరి,**
**B.Com.BL**
**అడ్వకేట్, నిడదవోలు,**
తేది : 10.04.2023 సెల్: 93932 24546.

**ఒరిజినల్ దస్తావేజు పోయినది**
నా క్లయింటు తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, దానవాయిపేట, బచ్చువారి వీధి, డో.నెం. 46-11-41/3రు కాపురస్తులు **ఇంజరపు సత్యనారాయణ గారి కుమారుడు, ఇంజరపు శ్రీనివాస్** గారు నాకు ఇచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా..,
నా క్లయింటు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థి అనగా లాలాచెరువు గ్రామ పంచాయితీకి చెందిన హౌసింగ్ బోర్డు కోలనీ నందలి హౌస్ నెం. యమ్.ఐ.జి.504రు, ఫేజ్-10రు, డో.నెం. 1-253రుకు సంబంధించిన ఇంటిని **ది. 23-02-2006వ తేదీన దస్తావేజు నెం. 1312/2006 రిజిష్టర్డ్ క్రయ దస్తావేజు ద్వారా కొనుగలు చేసినారు.** సదరు రిజిష్టర్డ్ క్రయ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసి సదరు ఆస్థి నందు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో ఉన్నారు. సదరు ఒరిజినల్ రిజిష్టర్డ్ క్రయ దస్తావేజు నా క్లయింటు వారి స్వగృహం నుండి రాజమహేంద్రవరం, లాలాచెరువు పెట్రోలు బంకు వద్దకు పని నిమిత్తము నా ద్విచక్ర వాహనంపై ది.05-04-2023వ తేదీన ఉదయం సుమారు గం॥ 10:00 ని॥లకు వెళ్ళుచుండగా నేను రాజమహేంద్రవరం, లాలాచెరువు వద్దకు వచ్చి సదరు దస్తావేజును చూడగా సదరు దస్తావేజు కనపడలేదు. సదరు దస్తావేజు దారి మార్గములో జారి పడిపోయినది. నా క్లయింటు అన్నివిధములుగా వెతికినప్పటికి అవి కానరాలేదు. సదరు దస్తావేజును ఈ క్రింద ఉదహరించిన అడ్రసుకు అప్పగించగలరు. సదరు వ్యక్తులకు తగు బహుమతి ఇవ్వబడును.
**యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)**
పిటీషనరు తరుపున అడ్వకేట్,
డో.నెం. 86-11-11/1,
రాజమండ్రి, వాడ్రేవునగర్, తిలక్‌రోడ్డు,
14-4-23. రాజమండ్రి.

**In The Court Of The 4th Addl. Junior Civil Judge :: Kakinada**
**O.S.No. 476/2020**
***Between:***
Canara Bank (Erstwhile Syndicate Bank) Rep. by its Senior Branch Manager, Vakalapudi Branch, Kakinada. ***...Plaintiff***
**AND**
1) Siram Mahalakshi
2) V.Ramanaidu ***...Defendants***
***TO:***
1) Siram Maha Lakshmi, W/o. Babu Rao, Age 40 Yrs, Business, D.No. 10-428, Eswaranagar, Ramanayyapeta, Kakinada.
2) V.Ramanaidu, S/o. Putra Rao, Aged 50 Yrs, Business, D.No. 1-215, Main Road, Thimmapuram, Kakinada Rural Mandal.
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.17-04-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వేగుళ్ల వెంకటరమణమూర్తి,**
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98660 33899

**PUBLICATION**
**In The Court Of The Hon'bel IInd Addl. District Judge :: Dr. Ambedkar Konaseea Dist at Amalapuram**
**M.V.O.P.No. 87 of 2022**
***Between:***
Kommara Satyanarayana, S/o. Subbarao, D.No. 8-43C, Priyadharshini Nagar, Ravulapalem Village and Mandal. ***...Petitioner***
**VS**
S.S.R.Krishna Reddy, S/o. Sathi Bhammi Reddy, D.No. 5-01, Krishnampalem, Devarapalli, W.G.Dist. ***...2nd Respondent***
The above named petitioner has instituted the above petition against you, and the same stands posted to **25-04-2023 at 10:30 A.M.** for your appearance. You are hereby required to appear personally to through advocate attend before this Hon'ble court at 10:30 A.M. and file your objections if any, failing which the mattrer will be heard and determined in your absence exparte as per Law.
**//By the Order of the Hon'ble Court//**
**D.V.V.S.MURTHY**
Amalapuram, Advocate, Amalapuram.
13-04-2023. Cell: 98483 44577

**మహారాజశ్రీ అమలాపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P.No. 2/2022**
**in O.S.No. 202/2019**
***బిట్వీన్:***
ఇవటూరి వీరవెంకట సత్యనారాయణ మూర్తి ***...డి. హెచ్. ఆర్***
**మరియు**
దాసరి నూకరాజు, వయసు 56 సం॥లు, తండ్రి: కామరాజు, హిందూ, వ్యాపారం, డో.నెం. 8-4-90/13, జిన్నూరి ప్లాజా, అమలాపురం. ***...జె.డి.ఆర్***
ఈ పై నెంబరు దావా అమలు గ్రంధములో జె.డి.ఆర్.కు ఎన్నిసార్లు కోర్టు మరియు పోస్టు ద్వారా నోటీసులు పంపినప్పటికి వాటిని జె.డి.ఆర్. ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక త్రిప్పి పంపించుటచే శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు జె.డి.ఆర్.కు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా **ది.19-04-2023వ తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరు అయ్యి మీకు గల అభ్యంతరములు తెలియజేయగలరు.** అట్లు హాజరు కాని ఎడల మీ పరోక్షమున పై గ్రంధము తీర్మానించబడును అని గ్రహించగలరు.
**జి.యస్.నాయుడు**
అమలాపురం, డి. హెచ్. ఆర్. అడ్వకేట్,
10-04-2023. అమలాపురం.

ప్రకటన
**మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: ప్రత్తిపాడు**
**ఐ.ఎ.నెం. 303/2021**
**ఓ.ఎస్.నెం. 135/2021**
***బిట్వీన్:***
మెంటే శివనాగరాజు
మెంటే శ్రీహరి
**...పిటీషనర్సు /వాదులు**
**మరియు**
మెంటే తాతయ్య అనే చిట్టిబాబు & అదర్స్
**...రెస్పాండెంట్సు /ప్రతివాదులు**
పై నెంబరు కేసులో రెస్పాండెంట్సు /ప్రతివాదులు 4,5 వార్లు అయిన మెంటే గంగారావు అనే గంగాధర, తండ్రి: నాగేశ్వరరావు, భద్రవరం గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా మరియు మెంటే బాబ్జి అనే పెరుమాళ్ళయ్య, తండ్రి: బుల్లబ్బాయ్ @ నాగరాజు, వ్యవసాయం, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం లకు కోర్టు వారి నుండి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపినా తీసుకొనక కాలయాపన చేస్తున్నారు. **ది.17-04-2023వ తేదీన పై కోర్టులో పై కేసు రెస్పాండెంట్సు /ప్రతివాదుల హాజరుకై వాయిదా ఉన్నది.** కావున రెస్పాండెంట్సు /ప్రతివాదులు అయిన పైన పేర్కొన్న 4,5 వార్లు ది.17-04-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియజేసుకొనవలెనని, లేని ఎడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
**బుగత వెంకట శివన్నారాయణ**
అడ్వకేట్, డో.నెం. 9-4,
ప్రత్తిపాడు. సెల్: 98490 64436